కామాక్షితాయి సేవలో జిల్లా ప్రాసిక్యూటర్

బుచ్చి జనవరి 21 ప్రభాతవార్త పవిత్రపుణ్యక్షే త్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయిని జిల్లా ప్రాసిక్యూటర్ డిప్యూటి డైరెక్టర్ ఎస్.వి.ఎల్.ఎన్.ఎస్.ఆర్.వి ప్రసాద్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.విజయ శనివారం నాడు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు, వారిని స్వాగతించి వారి గోత్రనామాలతో ప్రత్యే క పూజలు నిర్వహించారు.వారిని శేషవస్త్రములతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయస్థానాధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉగాది నాటికి గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

బిట్రగుంట, జనవరి 21 ప్రభాతవార్త బోగోలు మండలంలో ఉగాది నాటికి జగనన్న లేఅవుట్లలో నిర్మాణంలో వున్న పక్కా గృహాలన్ని పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేయించాలని మండల ప్రత్యేకాధికారి, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకట్రావు ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం హౌసింగ్‌డే సందర్భంగా జగనన్న లేఅవుట్లలో నిర్మాణంలో వున్న పక్కా గృహాల పురోగతిపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో వివిధ గ్రామాలలో నిర్మాణంలో వున్న 330 పక్కా గృహాల నిర్మాణాలు పూర్తి చేసి గృహ ప్రవేశాలు జరిగేలా చూడాలన్నారు.లబ్ధిదారులకు ఆర్‌డబ్ల్యుఎస్, ఉపాధి హామీ, డ్వాక్రాతో పాటు అన్ని శాఖల అధికారులు సహకారించి దీనిపై అవగాహన కల్పించాలన్నారు. సమావేశం అనంతరం జగనన్న లేఅవుట్లలో నిర్మాణంలో వున్న పక్కా గృహాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎండివో గోవిందరావు, తహశీల్దార్ లక్ష్మీనారాయణ. హౌసింగ్ ఎఇ వెంకటయ్య, వెలుగు ఎపియం నాగమణి, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ రాత పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

కోవూరు, జనవరి21ప్రభాతవార్త : నెల్లూరు జిల్లాలో ఆదివారం జరగనున్న కానిస్టేబుల్ రాత పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందని పరీక్షల రిజర్వ్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 20,952 మంది ఆదివారం పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ప్రాథమిక రాత పరీక్ష రాస్తున్నారన్నారు. పరీక్షకు వచ్చే అభ్యర్థులు ఉదయం 9 గంటల కల్లా వారికి కేటాయించిన కేంద్రాల వద్దకు చేరుకోవాలన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ పరీక్ష ఉంటుందన్నారు. 10 గంటల తరువాత 1 నిమిషం ఆలస్యమైనా అనుమతించే పరిస్థితి లేదన్నారు. పరీక్షకు వచ్చే అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ఏదొక ఒరిజినల్ గుర్తింపు కార్డు, బ్లాక్ లేదా బ్లూ బాల్ పెన్ మాత్రమే తెచ్చుకోవాలన్నారు. మొబైల్ ఫోన్ ట్యాబ్, ల్యాప్‌టాప్, పెన్‌డ్రైవ్,వంటి ఎలక్రానిక్ వస్తువులను తీసుకురావద్దన్నారు. ఒకవేళ తెచ్చినా వాటిని భద్రపరిచేందుకు కేంద్రాల్లో ఎటువంటి ఏర్పాట్లు లేవని ఈ సందర్భంగా తెలియజేశారు. పరీక్ష పూర్తయిన తరువాత మాత్రమే పరీక్షా కేంద్రాల నుంచి అభ్యర్థులను బయటకు పంపడం జరుగుతుందన్నారు. ప్రతి అభ్యర్థి ఒరిజినల్ హాల్ టికెట్, ఒరిజినల్ ఐడీ తప్పక తీసుకురావాలన్నారు.

జగనన్న కాలనీ లబ్ధిదారులకు రుణ సౌకర్యం కల్పించేలా పని చేయండి

నెల్లూరుటౌన్, జనవరి 21, ప్రభాతవార్త: జిల్లా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ పరిధిలోని జగనన్న కాలనీ లబ్ధిదారుల్లో ప్రతి ఒక్కరికి 35 వేల రూపాయలు రుణ సౌకర్యం అందజేసే విధంగా కృషి చేయాలని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ డి.రవీంద్ర సూచించారు. జిల్లా కేంద్రమైన నెల్లూరులోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మెప్మా జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో హాజరై పలు అంశాలపై సూచనలు, సలహాలు అందజేశారు. ప్రతి మున్సిపాలిటీ నుంచి సీఎంఎం, సీవోసిఎల్‌ఆర్‌పిలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ జిల్లా స్థాయి విస్తృత సమావేశంలో ప్రతి అంశంపై క్షుణ్ణంగా సీవో వారీగా నిర్వహించారు. లబ్ధిదారులందరిని పొదుపు సంఘాల్లో తప్పనిసరిగా చేర్పించి బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించే విధంగా సిబ్బంది పని చేయాలని సూచించారు. టిడ్కో ఇళ్లకు రుణాలు ఇప్పించాలన్నారు. రుణాలు వద్దు అన్న వారందరికీ నోటీసులు వెంటనే పంపించాలని కోరారు. పీఎం స్వానిధి, తోడు, చేయూత లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసి, వాటినే రికవరీ చేయించుకోవాలని సూచించారు. ఈ డేటాను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపరచాలని తెలిపారు. బ్యాంకు లింకేజీలో అమౌంట్ పరంగా మంచి ప్రగతి సాధించాలని, సంఘాల సంఖ్య ఇంకా తక్కువగా ఉందని, వెంటనే అచీవ్ కావాలని తెలియపరిచారు. మిగిలిపోయిన సభ్యులందరికీ వెంటనే సంఘాలు చేయాలన్నారు. డూప్లికేట్ గ్రూపు తొలగించుటకు బ్యాంకుల నుంచి అన్ని వివరాలు సేకరించాలని, ఇవన్నీ డిలీట్ చేయాల్సిందిగా సూచించారు. పొరపాట్లు జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏవో వరప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ జె.చంద్రశేఖర్, ఐబి వి.అంకయ్య, ఎల్.హెచ్.సుధాకర్, బి.ఎల్.సురేంద్ర, డిఎంసీ హర్షిత, సౌజన్య, సీఎంఎంలు, సీవోలు పాల్గొన్నారు.

పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

నెల్లూరు జనవరి 21, ప్రభాతవార్త-వైద్యం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తానే వేమాలశెట్టి బావి ప్రాంతాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ వెల్లడించారు. శనివారం రూరల్ నియోజకవర్గ పరిధిలో ఉన్న వేమాలశెట్టి బావి వీర రాఘవస్వామి దేవస్థానాన్ని ఆయన సందర్శించి, అక్కడ జరిగిన త్రై అమావాస్య పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ మాట్లాడుతూ ఇక్కడకు త్రై అమావాస్యకు వేలాదిమంది భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో దానిని దృష్టిలో ఉంచుకుని భక్తులకు మరిన్ని ఏర్పాట్లు చేసి ఉంటే బాగుండేదన్నారు. ఏళ్ళ ఘన చరిత్ర కలిగిన ఈ దేవాలయాన్ని తాము అధికారంలోకి రాగానే అన్ని హంగులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు. ఆధ్యాత్మికంగా మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామి హామీ ఇచ్చారు. మొదట అబ్దుల్‌కు ఆ ప్రాంత నాయకులు, సిబ్బంది ఆలయ లాంచనాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జన్ని.రమణయ్య, దొడ్డపనేని.రాజానాయుడు, పెంచలనాయుడు, సాభీర్‌ఖాన్, కనపర్తి.గంగాధర్, జలదంకి.సుధాకర్, కంటేసాయి, వెంకటేశ్వర్లు చౌదరి, శ్రీనివాస్‌యాదవ్, రమేష్‌చౌదరి, శ్రీనాథ్, రసూల్, ఆనంద్, శశిధర్, మేకల.మధు, ఇజ్రాయెల్, మారుతి, వెంకటశేషు, రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

స్టాఫ్ నర్సు పోస్టుల మెరిట్ జాబితా విడుదల

నెల్లూరు జనవరి 21, ప్రభాతవార్త-వైద్యం జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో ఎన్‌హెచ్‌ఎం విభాగంలో ఖాళీగా ఉన్న స్టాఫ్ నర్సు పోస్టులకు కాంట్రాక్ట్ విధానంలో ఇటీవల దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ప్రొవిజనల్ మెరిట్ జాబితాను విడుదల చేశామని డీఎంహెచ్ఓ డాక్టర్ ఎం.పెంచలయ్య శనివారం ఒ ప్రకటనలో తెలిపారు. ఎస్పీఎస్‌నెల్లూరు.ఏపీ.జిఓవి.ఇన్/నోటీసు/రిక్రూటిమెంట్ అనే వెబ్‌సైట్‌లో అభ్యర్థుల వివరాలు చూసుకోవాలన్నారు. ఈ జాబితాపై ఎలాంటి అభ్యంతరాలున్నట్లు గుర్తిస్తే తగు ఆధారాలతో ఈనెల 24వ తేదీ సాయంకాలంలోపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో అందచేయాలని కోరారు.

రానున్న ఎన్నికలలో మన వాలంటరీ వ్యవస్థే కీలకం

కావలి, జనవరి 21 ప్రభాతవార్త ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఈ రాష్ట్రంలో వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కిందని వ్యవసాయ శాఖా మాత్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. కావలి పట్టణ ఆర్ఎస్ఆర్ కళ్యాణమండపంలో కావలి నియోజకవర్గ వైసిపి విస్తృత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మంత్రి కాకాణి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పథకాల ఫలాల్ని ఈ వాలంటరీ వ్యవస్థ అర్హులకు అందజేస్తూ ప్రజల్లో మమేకమవుతుందన్నారు. జగనన్న ప్రవేశపెట్టిన వాలంటరీ వ్యవస్థ మంచి ఫలితాలు వచ్చాయన్నారు. వాలంటీర్లు వారధులుగా పనిచేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికలలో మన వాలంటీర్ వ్యవస్థే కీలకమన్నారు. చంద్రబాబునాయుడుపై ప్రజల్లో నమ్మకం నన్నగిల్లిందన్నారు. కుప్పంలో కూడా గెలవలేదన్నారు. ఈ ఒక్కసారి అవకాశం ఇవ్వాలంటూ ముసలికన్నీరు కారుస్తున్నారన్నారు. ఇరుక సందులలో సభలు పెట్టి 11 మందిని పొట్టనపెట్టుకున్న వ్యక్తి చంద్రబాబు అన్నారు. పవన్‌కళ్యాణ్, లోకేష్‌లు ఏమి మాట్లాడుతున్నారో వారికే అర్థం కావడం లేదన్నారు.రానున్న ఎన్నికలలో ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికులుగా పనిచేసి జగనన్న తిరిగి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. కావలి నియోజకవర్గంలో మూడో సారి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో వైసిపి జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీ మంత్రి, రీజినల్ కోఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసులురెడ్డి, పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి, మాజీ శాసనసభ్యులు, కావలి నియోజకవర్గ వైసిపి పరిశీలకులు కదిరి బాబురావు, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, తూర్పురాయలసీమ నియోజకవర్గ పట్టభద్రుల వైసిపి అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, తూర్పురాయలసీయ నియోజకవర్గ ఉపాధ్యాయ వైసిపి అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, రూప్‌కుమార్ యాదవ్, మన్నెమాల సుకుమార్‌రెడ్డి, స్థానిక వైసిపి నేతలు పాల్గొన్నారు.

ఆదాని వరల్డ్ స్కూల్లో ఆటస్థలం ఏర్పాటు

ముత్తుకూరు, జనవరి21, ప్రభాతవార్త పిల్లల ఎదుగుదల పర్యావరణంపై ఆధారపడి ఉంటుంది.ఆటలు అందుకు ఎంతగానో దాహదపడతాయి.అటువంటి ఆటలను పిల్లలు ఆడుకోవడానికి వీలుగా నేడు ఆదానీ వరల్డ్ స్కూల్లో నర్సరీ చిన్నారులకు ఆటస్థలం నిర్మించారు. దీనికి ఆదానీ కృష్ణపట్నం పోర్టు లిమిటెట్ (ఎకెపిఎల్),సిఎస్ఆర్ హెడ్ రాజేష్ రంజన్ జ్యోతిప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ప్రిన్సిపాల్ రితేష్‌మోహిత్,సిఎస్ఆర్‌హెడ్ రంజన్ స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు.ముఖ్యఅతిధి అయిన రాజేష్ రంజన్ మాట్లాడుతూ పిల్లలు అమ్మ ఒడి నుండి ఆడుకునే స్థలం పాఠశాల అటువంటి పాఠశాల పిల్లల కలలను సాకార చేయడానిఇ సూ ఫ్ఫూర్తినిచ్చే విధంగా ఉండాలన్నారు.ముఖ్యంగా చిన్నపిల్లలను ఆకట్టుకునే విధంగా అనేక రంగులతో ఆకర్షించాలని తెలిపారు.ప్లే రూమ్‌లో పిల్లలు ఆడుతున్నప్పు పిల్లల ఊహాశక్తి ఎంతో అద్భుతంగా ఉంటుందన్నారు.కంటికి నచ్చే రంగులు మనసుకు శక్తిని,ఆనందాన్ని కలిగిస్తాయని తెలిపారు.గోడలపై ఉండే కార్టూన్ బొమ్మలు పసిపిల్లల మస్సులపై ప్రభావాన్ని చూపడమే కాకుండా,వివిధ కార్టూన్ పాత్రలు స్నేహం,నిజాయితీ,సత్యం యొక్క సందేశాలను అందిస్తాయని అన్నారు.పిల్లలు చదువును కొత్తరకంగా అభ్యసించే విధంగా కొత్త పద్ధతులను,అవకాశాలను కల్పించే కార్యక్రమాలు,సురక్షితమైన వాతావరణాన్ని అందించాలని తెలిపారు.రాజేష్ రంజన్ ఆదాని వరల్డ్ స్కూల్ సిబ్బంది అభినందించారు.

ఈ నెల 26 నుంచి ప్లెక్సీల నిషేధం

నెల్లూరు కార్పొరేషన్, జనవరి 21, ప్రభాతవార్త: పర్యావరణ రక్షణ చట్టం అమలులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్లాస్టిక్ ప్లెక్సీల తయారీ, వినియోగాలను ఈ నెల 26వ తేదీ నుంచి పూర్తి స్థాయిలో నిషేదిస్తున్నట్లు కమిషనర్ హరిత వెల్లడించారు. శనివారం కార్యాలయం సమావేశ మందిరంలో పట్టణ ప్రణాళికా విభాగం, సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, నగరవ్యాప్తంగా ఉన్న ప్లెక్సీ సైన్‌బోర్డ్ తయారీదారులతో సమావేశాన్ని నిర్వహించి ప్రభుత్వ మార్గదర్శకాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది జనవరి 26 నుంచి ప్లాస్టిక్ ప్లెక్సీలు నిషేదించారని తెలిపారు. రాష్ట్రంలో ఏ వ్యక్తి ప్లాస్టిక్ ప్లెక్సీ మెటీరియల్ తయారుచేయుట, దిగుమతి, బ్యానర్‌ల ముద్రణ, వినియోగం, రవాణా, ప్రదర్శన వంటి అన్ని అంశాలపై పూర్తి నిషేదం అమలులోకి వస్తుందని వివరించారు. కార్పొరేషన్ పరిధిలోని ఆరోగ్య అధికారులు, నగరపాలక సంస్థ కమిషనర్, శానిటరీ ఇన్స్ పెక్టర్లు, సచివాలయ శానిటరీ కార్యదర్శులతో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి చట్టాన్ని అతిక్రమించిన వారిపై పర్యావరణ రక్షణ చట్టం 1986 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. దానితో పాటు ప్లాస్టిక్ ప్లెక్సీలు, బ్యానర్లు నగరంలో వాణిజ్య సముదాయ ప్రాంతాల్లో ప్రదర్శిస్తే నిర్వాహకులకు చదరపు అడుగుకు వంద రూపాయల వంతున జరిమానాలు విధిస్తామని స్పష్టం చేశారు. నగరంలో ఇప్పటికే ఉన్న ప్లాస్టిక్ ప్లెక్సీలు, సైన్ బోర్డులను స్వచ్ఛంధంగా తొలగించుకోవాలని, వ్యాపార ప్రచార నిమిత్తం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కమిషనర్ సూచించారు. పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్తు తరాల మనుగడకై చేస్తున్న అత్యున్నత కార్యక్రమాన్ని ప్రజలంతా బాధ్యతగా భావించి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ విద్యాధరి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రాజశేఖర్, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు తదితరులు పాల్గొన్నారు.

సిఎం కప్ పోటీలకు జిల్లా జట్ల ఎంపికలు

నెల్లూరు,జనవరి21 ప్రభాతవార్త-విద్య రాష్ట్రస్థాయి సిఎం కప్ టోర్నమెంట్‌లో పాల్గొనే నెల్లూరు జిల్లా అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, మెయిట్ లిఫ్టింగ్,టెన్నిస్ మహిళా, పురుషుల జట్ల ఎంపికలను శనివారం నగరంలోని స్థానిక ఏసీనుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారిని జట్టులోకి ఎంపిక చేశారు.
వీరు వచ్చేనెల తిరుపతిలో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనటం జరుగుతుందని జిల్లా క్రీడాప్రాదికారసంస్థ చీఫ్ కోచ్ యతిరాజ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినిని బెదిరించి సొమ్మును దోపిడి చేసిన అగంతకుడు

కావలి, జనవరి 21 ప్రభాతవార్త కావలి పట్టణ జనతాపేట ఫస్ట్‌లైన్‌లో ఉంటున్న శ్రీచైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థినిని ఒక యువకుడు బెదిరించి ఆమె వద్ద ఉన్న బంగారు చైన్‌ను, బ్రాస్లెట్‌ను దోపిడి చేసిన సంఘటన శనివారం తీవ్రసంచలనం సృష్టించింది. కావలి టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ విద్యార్థిని జనతాపేట రూమ్‌లో ఉంటూ చదువుకుంటుందని తెలిపారు. ఈ విద్యార్థిని రూమ్‌కు వెళ్లి అగంతకుడు బెదిరించి ఆమె వద్ద ఉన్న బంగారు సొమ్మును దోపిడి చేశాడు. ఈ వార్త పట్టణంలో దావానలంలా వ్యాపించడంతో విద్యార్థులు భయకంపితులవుతున్నారు.

జగనన్న కాలనీ పనులు వేగవంతం చేయండి

నెల్లూరు కార్పొరేషన్, జనవరి 21, ప్రభాతవార్త: నవరత్నాలు పథకంలో భాగంగా పేదలందరికీ శాశ్వత గృహ వసతి కల్పించే దిశగా రూపొందిస్తున్న జగనన్న కాలనీల్లో నిర్మాణ పనులను వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశించారు. శనివారం హౌసింగ్ డే సందర్భాన్ని పురస్కరించుకుని స్థానిక వెంకటేశ్వరపురంలోని జగనన్న కాలనీ లేఅవుట్‌ను కమిషనర్ సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ లబ్ధిదారుల భాగస్వామ్యంతో నిర్మిస్తున్న గృహాలలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు లేఅవుట్‌ల నిర్మాణ పనుల్లో లక్ష్యాలను నిర్దేశించి అభివృద్ధి పనులు పర్యవేక్షించాలని ఆదేశించారు. విద్యుత్తు, వీధిదీపాలు, మంచినీరు, డ్రైన్లు, రోడ్డు మార్గాలు వంటి మౌలిక సదుపాయాలను కల్పించి లబ్ధిదారులకు గృహాలను కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ డీఈ దయాకర్, ఏఈలు పాల్గొన్నారు.
సచివాలయం తనిఖీ చేసిన కమిషనర్...కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 54వ డివిజన్ 54/4 భగత్‌సింగ్ కాలనీ వార్డు సచివాలయాన్ని కమిషనర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. ఆస్తి పన్ను యూజర్ చార్జీల వసూళ్లను సచివాలయ కార్యదర్శులు మరింత వేగవంతం చేయాలని సూచించారు.
సచివాలయ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండి క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాలు అందేలా విధులు నిర్వర్తించాలన్నారు. జగనన్న భూ హక్కు పథకంలో భాగంగా రీసర్వే పనులను వెంటనే ప్రారంభించాలని కమిషనర్ ఆదేశించారు. సచివాలయ కార్యదర్శులు తప్పనిసరిగా ప్రభుత్వం సూచించిన డ్రెస్‌కోడ్ యూనిఫాం ధరించాలని కమిషనర్ ఆదేశించారు.

మోచర్ల ఎస్సీలకు ఇంటూరి రాజేష్ భరోసా

గుడ్లూరు, జనవరి21, ప్రభాతవార్త: మండలంలోని మోచర్ల పంచాయతీ పరిధిలోని ఎస్సీలను ఆదుకునేందుకు టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్ ముందుకు వచ్చారు.వారికి కావాల్సిన అవసరాలను తీర్చేందుకు తాను ముందుంటానని భరోసాఇచ్చారు.గ్రామంలో కొందరు ఎస్సీలు అనాదిగా తెలుగుదేశం పార్టీకి అండగా ఉన్నారు.వారి కుటుంబాలను మండల,నియోజకవర్గ నాయకులు పెద్దగా పట్టించుకోవడం లేదు.ఎన్నికలప్పుడు మాత్రమే హామీలు ఇచ్చి ఓట్లువేయించుకుని తదుపరి దగ్గరకు రానివ్వడంలేదు.ఈ విషయంపై కొన్ని కుటుంబాలు తెలుగుదేశం పార్టీకి దూరం అవుతాయనే భావన ఏర్పడటంతో ఇది గమనించిన రాజేష్ వారితో సమావేశమైయ్యారు.వారికి భరోసా ఇచ్చారు.తాను స్వయంగా వచ్చి అందరితో మాట్లాడి పార్టీని బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే ఇబ్బంది పడుతున్న కుటుంబసభ్యులకు ఆర్థికంగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు.

వైసీపి పాలనకు చమరగీతం పాడాలి

కందుకూరు, జనవరి21, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఆరాచక వైసీపి ప్రభుత్వానికి ప్రజలు చమరగీతం పాడాలని టిడిపి నేతలు అన్నారు.ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి అనే కార్యక్రమం కందుకూరు పట్టణంలోని 32వ వార్డులో శనివారం నిర్వహించారు.ఇన్‌చార్జి ఇంటూరినాగేశ్వరరావు ఆదేశాల మేరకు పలువురు తెలుగుదేశం నాయకులు హాజరైయ్యారు.ముఖ్య అతిధిగా మాజీ శాసనసభ్యుడు దివి శివరాం హాజరై ప్రభుత్వ తీరును ఎండగట్టారు.వైసీపి ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో అభివృద్ధి కంటేకక్షసాధింపు దోరణిలో పరిపాలన సాగిస్తోందని విమర్శించారు.అన్ని వర్గాల ప్రజలు విసుగుచెందారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గోవిపాతల మోషే,దామా మల్లేశ్వరరావు,నార్నె రోశయ్య,ఎస్‌కె రఫీ,నాదెళ్ల సుబ్బారావు,వేణు,దివి సౌభాగ్య,ముచ్చు రాజ్యలక్ష్మీ,, ఆడెమ్మ ,కల్లూరి శైలజ తదితరులు హాజరైయ్యారు.

ప్లాస్టిక్ సంచులపై నిషేదం

కందుకూరు, జనవరి21, ప్రభాతవార్త:కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ప్లాస్టిక్ సంచులను నిషేదించినట్లు మున్సిపల్ కమీషనర్ మనోహర్ తెలిపారు.ఇందుకు ప్రత్యమన్యాయంగా బయో సంచులను వినియోగించాలని సూచించారు.శనివారం టంగుటూరు మండలం కొనిజేడులో ప్లాస్టిక్ రహిత సంచుల ఉత్పత్తి కేంద్రాన్ని కమీషనర్ మున్సిపల్ బృందంతో పరిశీలించారు.పర్యావరణానికి లోబడి నాణ్యత కలిగిన బయో సంచుల తయారీని వినియోగంచేందుకు మున్సిపల్ బృందంకేంద్రాన్ని పరిశీలించారు.సంచుల తయారీని,నాణ్యతను అడిగి తెలుసుకున్నారు.వాటికి వినియోగించే ముడి సురుకుల గురించి కూడా ఆరా తీశారు.ప్లాస్టిక్ కవర్ల బదులు బయో సంచులను వినియోగించాలని ఇక నుంచి పట్టణంలో ఇటువంటి కవర్లను వ్యాపారులు అమ్మాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రానికి " ఇదేం ఖర్మ "

కలువాయి జనవరి 21 ప్రభాతవార్త: రాష్ట్రాన్ని అని విధాల ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి భ్రష్టుపటిస్టున్నాడని ఆయనకు వ్యతిరేఖంగా మండలంలో శనివారం నూకనపల్లి తెలుగురాయిపురం ,తోపుగుంట,గ్రామాలలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి జగన్ అంటు మాజీ ఎమ్మేల్యే కురుగొండ్ల రామకృష్ణ ,మాజీ మంత్రి పరసా రత్నం తో కలిసి ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారంలో ఇంటింటికి తిరుగుతు ప్రజాభిప్రాయాసేకరణ చేశారు.అనంతరం గ్రామాలలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో ప్రజలకున్న సమస్యలపై వారు మాట్లాడారు. ఈకార్యక్రమంలో పార్టీ మండలాద్యక్షులు వెంకటేశ్వర్లునాయుడు, మండల పరిశీలకులు రాఘవరెడ్డి, నియోజకవర్గ నాయకులు గద్దం కిషోర్‌రెడ్డి, నియోజకవర్గ కమీటి సభ్యులు అనుబంధ కమీటి సభ్యులు మండల కమీటి సభ్యులు,యూనిట్ ఇన్‌చార్జిలు ,గ్రామ నాయకులు పాల్గోన్నారు.

పాము కాటుకు వ్యక్తి మృతి

అల్లూరు, జనవరి 21 ప్రభాతవార్త: పొలంలో పురుగు మందు పిచికారి చేస్తుండగా పాము కాటుకు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన అల్లూరులో చోటుచేసుకుంది. అల్లూరు ఎస్ఐ శ్రీనివాసులురెడ్డి వివరాల మేరకు అల్లూరు మండలంలోని నార్తుమోపూరు ఎస్టీ కాలనీకి చెందిన పులి శ్రీహరి (20) అల్లూరుకు చెందిన జరుగుమల్లి ప్రసాద్‌కు సంబంధించిన తూర్పు గోగులపల్లి సాల్ట్ ఫ్యాక్టరీ వద్ద పొలంలో పురుగు మందు పిచికారి చేస్తుండగా పాము కాటుకు గురై అల్లూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జనార్ధనస్వామి ఆలయానికి వెండి కిరీటం బహూకరణ

కందుకూరు, జనవరి21, ప్రభాతవార్త:కందుకూరులోని జనార్ధనస్వామి ఆలయంలోని అమ్మవారి విగ్రహానికి ఓ అజ్ఞాత భక్తుడు వెండి కిరీటాన్ని బహూకరించినట్లు ఈవో భైరాగిచౌదరి తెలిపారు.60వేల రూపాయల విలువైన వెండి కిరీటాలను అమ్మవారి విగ్రహాలకు అందజేశారని,వారి కుటుంబసభ్యులకు దేవుని ఆశీస్సులు ఉండాలని కోరారు.

గృహ నిర్మాణాలపై సమీక్ష

అల్లూరు, జనవరి 21 ప్రభాతవార్త అల్లూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం గృహ నిర్మాణాలపై అధికారులతో సమీక్షా సమావేశాన్ని మండల స్పెషలాఫీసర్ మృదుల ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలంలోని గృహ నిర్మాణాలను ఇచ్చిన టార్గెట్ ప్రకారం పూర్తి చేయాలన్నారు. నాణ్యత లోపించ కుండా చూడాలని కోరారు. నిర్మా ణాలకు అవసరమైన మెటీరియల్ కొరత వున్న యెడల తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఉగాది రోజున స్టేట్ లెవల్‌లో ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహాలను ప్రారం భించడం జరుగుతుందన్నారు. కావున అధికారులందరూ ఇళ్ల నిర్మాణాలపై దృష్టి పెట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం అధికారులతో కలిసి పలు లేఅవుట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపి డివో శ్రీదేవి, కమిషనర్ ఫణికుమార్, హౌసింగ్ ఎఇ జలీల్, అధికారులు పాల్గొన్నారు.

వైసిపి పాలనకు చరమగీతం పాడాలి

కావలి, జనవరి21 ప్రభాతవార్త: వైసిపి పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని తెలుగుదేశంపార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బా నాయుడు పిలుపునిచ్చారు. కావలి పట్టణ 16వ వార్డు బాలక్రిష్ణారెడ్డి నగర్‌లో శనివారం "ఇంటింటికి టిడిపి"ని మాలేపాటి నిర్వహించారు. ఇదేమి కర్మ ఈ రాష్ట్రానికి అన్న కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందచేశారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. బాలక్రిష్ణారెడ్డి నగర్‌లో జగన్ ప్రభుత్వానికి ఈ రోడ్డు పరాకాష్టగా నిలిచాయన్నారు. జగన్‌రెడ్డి పాలనలో పెరిగిన నిత్యావసర ధరలు, గ్యాస్, కరెంటు బిల్లులు, ఇంటిపన్నులు, చెత్తపన్నులతో ప్రజలు తల్లడిల్లిపోతున్నారన్నారు. ఈ పాలనలో ప్రజలు చిత్రహింసలకు గురౌతున్నారన్నారు. తెలుగుదేశం పాలనలో ప్రజలు ఎలా ఉన్నారో, జగన్‌రెడ్డి పాలనలో ప్రజలు ఎలా విసిగివేసారిపోతున్నారో అర్థమౌతుందన్నారు. ఈ రాష్ట్రానికి పట్టిన ఖర్మ పోవాలంటే రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని ఆదరించాలన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడును గద్దెనెక్కించాలన్నారు. రానున్న తెలుగు దేశం పాలనలో బాలక్రిష్ణారెడ్డి నగర్ అభివృద్ధిని పూర్తిస్థాయిలో చేసి చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కావలి మాజీమున్సిపల్ ఛైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, జిల్లా అధికార ప్రతినిధి ఏగూరి చంద్రశేఖర్, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కారద్యర్శి కుందుర్తి కిరణ్ కుమార్, దివ్యాంగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మండవ వెంకట్రావు, రాష్ట్ర బిసి సాధికారిక సమితి సభ్యుడు కావేటి చిన్నకోటయ్య, కమ్మిశెట్టి రమణయ్య, నాయకులు ఇగుటూరు మాల్యాద్రి, మంచాల ప్రసాద్,పోతు గంటి శ్రీకాంత్, సయ్యద్ అబ్దుల్ రహీం, నలమోతు శ్రీనివాసులు, పసులులేటి చంద్ర శేఖర్, కోసూరు సురేష్, షేక్.బాబ్జి, షేక్. కాలేషా,అద్దంకి వెంక టేశ్వర్లు,పబ్బిశెట్టి రమణయ్య, బాలాజి, మౌలాలి, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో అన్ని సమస్యలు

కొడవలూరు జనవరి 21 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నపుడు అభివద్ధి జరిగిందన్న విషయాన్ని ప్రజలు గ్రహించారని, వైసీపీ పాలనలో అన్ని సమస్యలు అని టీడీపీ కోవూరు నియోజ కవర్గం ఇన్‌చార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. కొడ వలూరు మండలం, దామేగుంటగ్రామ పంచాయితీ పరిదిలోని చలివేంద్రం, గమళ్ళపాలెంగ్రామాల నందు "ఇదేమి ఖర్మ ఈ రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా శనివారం క్లస్టర్ ఇంచార్జ్ చక్కా మధన్ మోహన్ ఆధ్యర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గోనారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీడీపీ కోవూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రజలపై పడుతున్న పెనుభారాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ఇదేం ఖర్మ మన రాష్రానికి కార్యక్రమంలో భాగంగా దామేగుంట గ్రామంలో తెలుగు దేశం పార్టీ ప్రతి ఇంటకి వెళ్లి, గ్రామస్తుల సమస్యలపై ఈ కార్యక్రమం చేపట్టిందని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతిఒక్కరు గ్రామంలో గ్రామస్తులు సైడ్ డైనేజ్, సిసి రోడ్లు, త్రాగు నీటి మరియు ఎల్‌ఇడి లైట్ల సమస్యలపై మాత్రమే చెప్పుతున్నారు అని పేర్కొనారు. కాని మా తండ్రి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నపుడు ఈ సమస్యలను 90 శాతం ప్రతి గ్రామంలో చేయించారనివారు వెల్లడించారు. జగన్మోహన్‌రెడ్డి నాలుగేళ్ల పాలనలో ఏ నాయకుడు ఈ సమస్యలను పరిష్కరించలేదన్నారు. గడప గడప మన ప్రభుత్వం అనే కార్యక్రమంలో నాయ కులు వచ్చి ఇంత లబ్ధిపోందేరు అని గ్రామస్తులకు చెప్పడమే తప్ప, గ్రామ సమస్యపై మాట్లాడే నాయకుడు లేరని గ్రామస్తులు వాపోతున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో చెముకుల కృష్ణచైతన్య, కోడూరు బుజ్జిరెడ్డి, గరికపాటి రాజేంద్ర, కోడూరు వెంకటసుధాకర్‌రెడ్డి, కేతురెడ్డి వెంకటరమణారెడ్డి, రాజ్‌గోపాల్, మురళి, భూలోకం విజయ్‌కుమార్, చెముకుల వెంకయ్య తదితరులు పాల్గోన్నారు.

నిరుపేదలందరికీ ఇళ్ల నిర్మాణాలు

ఉలవపాడు, జనవరి21, ప్రభాతవార్త: గృహనిర్మాణ రోజు సందర్భంగా పేదలందరికీ ప్రభుత్వం ఇల్లు నిర్మిస్తున్నట్లు ఎంపిడిలో ఎల్.చెంచమ్మ,తహశీల్దార్ ఎస్‌కె.ఎండి హుస్సేన్ అధికారుల బృందం మండలం లోని వీరేపల్లి జగనన్న కాలనీలను శనివారం సందర్శించారు.లబ్ధిదారులతో మాట్లాడా రు.అరుఎలందరికీ ఇంటి నిర్మాణం చేపడుతున్నామని వివరించారు.నవరత్నాల్లో భాగంగా పేదలందరికీ ఇల్లు నిర్మిస్తున్నట్లు వివరిం చా రు.ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇంటి నిర్మాణాలు పూర్తి చేసి సంబంధిత లబ్ధిదారులకు త్వ రలో గృ హప్రవేశం చేయడానికి అనుమతి ల భించినట్లు చెప్పారు.20వ విడత వా లంటీర్ల కోసం ఇంటర్వ్యూ లు.మం డలంలోని భీమవరం, రామాయపట్నం, కరే డు, పెద్దపట్టపు పాలెంలో ఖాళీగా ఉన్న వాలెంటరీ పోస్టులను భర్తీ చేయడానికి శనివారం ఎంపిడివో చెంచమ్మ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు.వచ్చిన ధరఖాస్తులు పరిశీలించి వారిని ఇంటర్వ్యూ చేశారు.

క్రీడలలో ప్రధమస్థానంలో ఉన్న గంగపట్నం విద్యార్థులు

ఇందుకూరుపేట జనవరి 21 ప్రభా తవార్త: ఏసి సుబ్బారెడ్డి స్టేడి యం లో జరిగిన జిల్లా స్థాయి సిఎం కప్పు అథ్లెటిక్ కలక్షన్స్ నందు జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల ఇందుకూరు పేట మండలం గంగపట్నం విద్యార్థులు విజయం సాధించి రాష్ట్ర స్థాయి సిఎం కప్పుపోటీలకుఎంపిక అయ్యారు. షేక్ సమీరా, 400 ,800 మీటర్లు యందు ప్రధమస్థానం సాధించగా పి.ఇందు 2 వందల మీటర్ల యందు ప్రధమస్థానం,100 మీటర్ల యందు ద్వితీయస్థానం సాధించారు.షేక్ అఫ్రీన్ డిస్కస్‌త్రో జావేలియన్ యందు ప్రధమస్థానం సాధించగా షేక్ చమ్‌షీయాభాను లాంగ్ జంప్ నందు ప్రధమస్థానం ,100 మీటర్ల యందు ద్వితీయ స్థానం సాధించారు. ఈ రాష్ట్ర స్థాయిలో అథ్లెటిక్ పోటీలు ఫిబ్రవరి నెల 11,12,13 తేదిలలో తిరుపతి యందు జరగనున్నాయి.వీరిని పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు కె .చలపతి,ఎస్ఎంసి చైర్మన్ గోపి ఉపాధ్యాయని,ఉపాధ్యాయులు అభినందించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతు పిల్లలు క్రీడలలో రాణించాలని మానసిక ఉల్లాసానికి పిల్లల ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని,రాష్ట్రస్థాయిలోనే కాక జాతీయస్థాయిలో కూడా పిల్లలు గుర్తింపు తెచ్చుకొని మరింత ఉన్నతస్థాయికి ఎదగాలని,పిల్లల భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలని కోరారు.

జనం మనిషి, ప్రజావైద్యులు డాక్టర్ రామ్

కావలి, జనవరి21 ప్రభాతవార్త ప్రజావైద్యులు, జనం మనిషి డాక్టర్ రామ్ అని పలువురు వక్తలు కొని యాడారు. డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో శనివారం జొన్నాయగుంట, గాయత్రి నగర్, ఇస్లాంపేట సంయుక్త అంగన్‌వాడి కేంద్రంలో డాక్టర్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్‌సెంటర్ ఛైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డిలు పాల్గొని మాట్లాడారు. నెల్లూరు నగరంలో నడుస్తున్న రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల వ్యవస్థాపకుడు డాక్టర్ రామ్ కావలి పట్టణానికి చెందిన విశ్వోదయ కళాశాలల వ్యవస్థాపకుడు డిఆం ్రకు స్ఫూర్తి అని తెలిపారు. వైద్యుని వద్దకు రోగి కాక రోగిదగ్గరకే వైద్యుడు వెళ్లాలని ఎందరో బేర్‌ఫూట్ డాక్ట ర్లను తయారు చేశారు. వేలాదిమంది పేద ప్రజలకు ఉచితంగా వైద్యసేవలు అందించిన మానవత సంప న్నుడు డాక్టర్ రామ్ అన్నారు. డాక్టర్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో మహిళా సంక్షేమ కార్యదర్శులు శైలజ, పవనకుమారి, కల్పన, అంగన్‌వాడి టీచర్లు శ్యామల, అరుణ, మంజుల, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

ఎంఎంటిఎస్ పరీక్ష వివరాల కరపత్రం విడుదల

బుచ్చి జనవరి 21 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాలెం విశ్వభారతీ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో శనివారం అపస్మాగ్రూప్ పాఠశాలల కరస్పాండెంట్స్ సమావేశమై ఈనెల 23 న జరిగే ఎంఎంటి ఎస్ పరీక్ష గురించి వివరాలను కరపత్రాల రూపంలో విడుదల చేశారు. బుచ్చిరెడ్డిపాలెంలోని 10 పాఠశాలల నుండి 301 మంది పదోతరగతి విద్యార్థులు ఎగ్జామ్‌లో పాల్గోంటున్నారని జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్ తెలిపారు.ఏడు సంవత్సరాల నుండి నెల్లూరు జిల్లాలో పదోవ తరగతి విద్యార్థులకు టెక్నిబుక్ ఆధారంగా అబ్జెక్టివ్ టైపులో పరీక్షలు నిర్వహించి వారిలోని ప్రతిభను వెలికి తీసి వారిని ప్రోత్సహించడం ఈ పరీక్షయొక్క ప్రధాన ఉద్దేశం అని తెలిపారు.దివంగత మనోహర్‌రెడ్డి జ్ఞాపకార్థం ఈ పరీక్షలు నిర్వహించి రాబోయేటువంటి ఎస్ఎస్సి ఎగ్జామినేషన్ విద్యార్థులకు సులభంగాఉండే విధంగా ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు..ఈ పరీక్ష మూడు స్థాయిలలో ఉంటుందని చెప్పారు. జిల్లాలోని 4500 మండి పదోతరగతి విద్యార్థులు స్కూల్ లెవె ల్‌తో పాల్గోంటారని తెలిపా రు. వీరిలో నుండి ప్రతిభ ఆధారంగా నియోజకవర ్గ స్థాయిలో పోటీ ఆతరు వాత ఫిబ్రవరి 4 వ తారీఖు పోటీ నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేయ నున్నట్లు తెలిపారు.ఈ సమా వేశంలో విశ్వ భారతీ విద్యా ని కేతన్, కర స్పాండెంట్ మస్తాన్‌సాహె బ్, రెయిన్‌బో కర స్పాండెంట్ చిట్టి బాబు,కేంబ్రిజ్ స్కూల్ కరస్పాండెంట్ రవి శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

కోడూరు కృపావతి భౌతికాయానికి నివాళులర్పించిన మాలేపాటి

కావలి రూరల్, జనవరి 21 ప్రభాతవార్త రాష్ట్ర మత్స్యకార కమిటీ కార్యవర్గ సభ్యులు, తెలుగుదేశం పార్టీ మత్స్యకార కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ సోమయ్యగారి రమణ అత్త కోడూరు కృపావతి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయతీలోని సియోనుపురం గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి ఆమె భౌతికాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె మృతికి సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కావలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, కావలి నియోజకవర్గ మత్స్యకార ఇన్‌చార్జ్ సోమ య్యగారి రమణ, టిడిపి నాయకులు వాయిల శీనుబాబు, వాయిల మస్తాన్, కనకయ్య, మోర్ల సురేష్‌గౌడ్, వెనాకితిరుపతి,ఆవులయాకోబు,చిన్నబాబు,జయపాల్, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హత కలిగిన వారందరికీ స్త్రీనిధి రుణాలు అందించాలి

కోవూరు, జనవరి21ప్రభాతవార్త : పొదుపు గ్రూపుల్లో అర్హత కలిగిన వారందరికీ స్త్రీనిధి రుణాలు అందించేలా వీవోఏలు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని స్త్రీనిధి మేనేజర్ మేరీ అన్నారు. కోవూరులోని సంఘ మిత్ర కార్యాలయంలో శనివారం వీవోఏలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ రుణాలు అందించడమే కాకుండా రికవరీపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పొదుపు గ్రూ పులు కూడా స్త్రీనిధి రుణాలు సద్వినియోగం చేసుకుని తమ జీవనోపాధులను మరింతగా పెంపొం దించుకోవాలన్నారు. ఏపీఎం వెంకటస్వామి మాట్లాడుతూ పొదుపు సంఘాల సభ్యులకు త్వరలో పామాయిల్‌ను మార్కెట్ రేటు కంటే 10 రూపాయలు తక్కువకు అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా వీవోఏల వారీగా ప్రగతిపై సమీక్షించారు. ఈ సమీక్షలో సీసీలు శ్రీనివాసులు, రాజశేఖర్, షౌరీ, తదితరులు ఉన్నారు.

ఎక్సైజ్ స్థలంలో బోర్డు ఏర్పాటు

కోవూరు, జనవరి21 ప్రభాతవార్త : కోవూరు తాలూకా కార్యాలయ ప్రాంగణంలో 2005వ సంవత్సరంలో కోవూరులోని ఎక్సైజ్ శాఖకు 15 సెంట్ల స్థలాన్ని ప్రభుత్వం అందించింది. ఈ మేరకు స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ శ్రీలక్ష్మి ఆదేశాల మేరకు శనివారం ప్రభుత్వం అందించిన ఆ స్థలాన్ని జియోట్యాగింగ్ చేయడమే కాకుండా ఆ స్థలంలో బోర్డు ఏర్పాటు చేసేలా కోవూరు ఎస్‌ఈబీ సీఐ నరహరి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. అనంతరం తహసీల్దార్ ఎం. పద్మజతో ఈ స్థలానికి సంబంధించి పలు విష యాలపై చర్చించారు. త్వరలోనే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వం అందించిన ఈ స్థలం చుట్టూ ఫెన్సింగ్ కూడా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఈబీ ఎస్సైలు శ్రీధర్, శ్రీనివాసులు, సిబ్బంది ఉన్నారు.

సింగిల్ నెంబర్లు ఆడుతున్న ఇరువురి అరెస్టు

కోవూరు, జనవరి21ప్రభాతవార్త : కోవూరులోని వడ్డిపాలెం సమీ పంలో సింగిల్ నెంబర్లు ఆట ఆడడమే కాకుండా నిబంధనలకు విరుద్ధం గా మద్యం అమ్ముతున్న రషీద్, వి. భాస్కర్‌లను శనివారం అరెస్టు చేసినట్లు కోవూరు ఎస్సై డి. వెంకటేశ్వరరావు తెలిపారు. సింగిల్ నెంబ ర్ ఆటలు ఆడడం వలన అనేక కుటుంబాలు పూర్తిగా ఇబ్బందులు పడు తున్నాయని, మండలంలో ఎక్కడైనా ఇటువంటి అసాంఘిక కార్యక్ర మాలు జరుగుతుంటే తమ దృష్టికి తేవాలన్నారు. ఈ మేరకు వారిరు వురుపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం జరుగుతుం దన్నారు.

నేడు చేతివృత్తిదారుల సమావేశం

నెల్లూరుటౌన్, జనవరి 21, ప్రభాతవార్త: నెల్లూరు నగరంలోని ఆత్మకూరు బస్టాండు దగ్గర ఉన్న సీఐటీయు జిల్లా కార్యాలయం నందు ఆదివారం ఉదయం 10 గంటల కు చేతివృత్తిదారుల సమస్యలపై రౌండ్‌టేబుల్ సమావేశం జరుగుతుందని ఆ సంఘం రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్ తెలిపారు. శనివారం నగరంలోని బారకాసు సెంటర్‌లోని ఆ సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి చేతివృత్తిదారుల సమస్యలపై చర్చించి భవి ష్యత్తు కార్యచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విజయవాడలో ఎంబి విజ్ఞాన కేంద్రం ఆడిటోరియం నందు రాష్ట్ర సదస్సు ఈ నెల 30వ తేదీన జరుగుతుందని, ఈ సదస్సుకు సంబంధించిన కరపత్రాలు ఈ సమావేశంలో ఆవిష్కరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ప్లాస్టిక్ ఫెక్సీల నిషేదం సరే.. ప్రత్యామ్నాయం ఏది?...

నెల్లూరుటౌన్, జనవరి 21, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్లాస్టిక్ ఫ్లెక్సీ పై గత ఏడాది ఆగస్టు 26వ తేదీన నిషేదం విధించారని ఇందులో భాగంగా నవంబరు 1 నుంచి ఎన్‌ఫోర్స్ చేయడం జరిగిందని, అయితే ప్రభు త్వం తమకు ప్రత్యామ్నాయం చూపాలని నెల్లూరు జిల్లా ఫ్లెక్సీ ప్రింటింగ్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.శ్రీకాంత్‌లు , ఎం.గోపికృష్ణ సంయుక్తగా విజ్ఞప్తి చేశారు. శనివారం నెల్లూరులోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూ కుండానే ఈ నెల 26వ తేదీ నుంచి పూర్తి స్థాయిలో నిషేదం అమలు చేసేందుకు రంగం సిద్ధం చేయడం తగదన్నారు. ముందుగా ప్రభుత్వం ప్రకటించిన హామీలన్నీ నెరవేర్చి నిషేదం అమలు చేయాలని అప్ప టివరకు తమ వ్యాపారాలు యదావిధిగా కొనసాగాలని, నిషేదం అమలుకు మరో యేడాది పాటు గడువు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.

సుపరిపాలన రావాలంటే పవన్‌కళ్యాణ్ ముఖ్యమంత్రిగా రావాలి

సైదాపురం, జనవరి 21, ప్రభాతవార్త: రాష్ట్రంలో సుపరిపాలన రావాలంటే పవన్‌కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిగా గెలిపించాలని రాష్ట్ర ప్రజలను జనసేన నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటేశ్వర్లు కోరారు. మండల కేంద్రంలోని సైదాపురంలో జనసేన మండల అధ్యక్షులు తొండమనాటి శివ, ఉపాధ్యాక్షులు నవీన్, పవన్‌కళ్యాణ్‌ల ఆధ్వర్యంలో జనసేన పార్టీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా గూడూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 32 కేసులతో పోలీసులను అడ్డు పెట్టుకుని మద్యం మాఫి యా, భూదందా, ఇసుక, మట్టి మాఫియాతో ప్రజలను దోచుకునే నిందితుల పాలన పోయి రాష్ట్రంలో సుపరిపాలన రావాలంటే 2024లో ముఖ్యమంత్రిగా పవన్‌కళ్యాణ్‌ను గెలిపించుకోవాలన్నారు. రాష్ట్రంలో జ నసైనికులు 24 గంటలు జనసేన పార్టీ కోసం అహర్నిశలు కృతనిశ్చయంతో పని చేస్తున్నారన్నారు. దోపిడీ బెదిరింపులతో రాష్ట్రంలో అరాచక పాలన జరుగుతుందన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు సైతం అమ్మ ఒడి, నాన్న బుడ్డి ఒంటరి మహిళల పేరుతో దారి మళ్లిస్తున్నారన్నారని ఎద్దేవా చేశారు. ఈ నెల 25న మం గళగిరి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఎస్సీ ఎస్టీలతో పవన్‌కళ్యాణ్ నేరుగా మాట్లాడించి ముఖాముఖిగా సమ స్యలను తెలుసుకోనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గుంజి పవన్‌కళ్యాణ్, కూరాకు శ్రీనివాసులు, పీరిశెట్టి రాజశేఖర్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ప్రాంగణంలో రహదారి భద్రతా వారోత్సవం

కందుకూరు,జనవరి21,ప్రభాతవార్త జాతీయ రహదారి భద్రతా వారోత్స వాలలో భాగంగా ఆర్టీసీ గ్యారేజ్‌లో శనివారం అవగా హణా సదస్సు నిర్వహించారు.డ్రైవర్లు,సూపర్‌వైజర్లు,ఆటో డ్రైవర్లు కూడా ఈ కార్యక్రమానికి హాజరైయ్యారు.కందుకూరు మోటార్ రవాణాఅధికారి షేక్.మహ మ్మద్ రఫీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ప్రతి ఒక్క డ్రైవరూ వాహనం నడిపే టప్పుడు భద్రతా చర్యలు చేపట్టాలని విజ ్ఞప్తి చేశారు.అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. డ్రైవింగ్ లైసె

అభ్యర్థన

ఇందుమూలంగ తెలియచేయునది ఏమనగా తేది 16.02.2019 ఉదయం గం॥ 6.15 ని॥ల సమయములో ఆలీబేగ్ తండ్రి అన్వర్, జెండావీధి అను అతను పెందెం సెంటరులో గంధమహోత్సవం ఊరేగింపు చూస్తుండగ మినిలారి గుద్దగ అక్కడి కక్కడే చనిపోయినాడు.వారి కుటుంబ సభ్యులు నష్ట పరిహారం కేసును శ్రీ ప్రధాన న్యాయమూర్తి నెల్లూరు వారి కోర్టులో దాఖలా చేసినారు.కనుక యాక్సిడెంట్ ను చూసినవారు ఎవరైనా స్వచ్ఛందముగా సాక్షము చేప్పవలసినదిగా ప్రార్థన.

పి.శ్రీనివాసులు, అడ్వకేట్
కావలి. సెల్: 9398803578

స్సులు తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవాలని కోరారు.ఆటోలో పరిమితికి మించి ప్రయాణీకులను తీసు కునివెళ్లరాదని కోరారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ కె.పెద్దన్న శెట్టి మాట్లాడుతూ నూటికి యనభైశాతం ప్రమాదాలు కేవలం మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయని తెలియజేశారు.ప్రతి ఒక్క డ్రైవర్ వాహనంనడిపే సమయంలో బాధ్యతాయూతంగా నడిపి ప్రయాణీకులను గమ్యస్థానాలకు చేర్చాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎండి షాజా ఉద్దీన్,ఏఎస్ఐ పిఎల్ ప్రసాద్,రవాణా సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయండి

కలువాయి జనవరి 21 ప్రభాతవార్త రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని టిడిపి ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు గుర్తు చేస్తు పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరం కృషి చేస్తు పార్టీని గ్రామస్థాయిలో మరింతగా బలోపేతం చేయాలని మాజీ మంత్రిపరసారత్నం పిలుపునిచ్చారు.శనివారం మండలంలోని అన్ని గ్రామాల దళిత సంఘం నాయకులతో వెంకటగిరి మాజీ ఎమ్మేల్యే కురుగొండ్ల రామకృష్ణతో కలిసి వర్క్‌షాపు కార్యక్రమాన్ని పార్టీ కార్యలయం నందు నిర్వహించారు.ఈకార్యక్రమంలో నాయకులకు కార ్యకర్తలకు పలు సూచనలు సలహాలను వారు అందజేశారు.ఈకార్యక్రమంలో మండలాధ్యక్షులు గోనుగుంట వెంకటేశ్వర్లునాయుడు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మసీదు చిహ్నాలను సైతం నాశనం చేయిస్తున్న దుర్మార్గుడు జగన్

నెల్లూరు జనవరి 21, ప్రభాతవార్త-వైద్యం జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ముస్లింల మీద దాడులు పెరగడమే కాకుండా, ముస్లిం మసీదు చిహ్నాలను లేకుండా ముఖ్య మంత్రి ఆయన నేతలు చేస్తున్నాడని తెలుగు దేశం పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతి నిధి హయాత్‌బాబా మండి పడ్డారు. శనివారం నగరంలోని తెలుగు దేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేఖరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబా మా ట్లాడుతూ ఆర్థికమంత్రి బుగ్గన.రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రాతినిధ్యం వహి స్తున్న నియోజకవర్గంలో ఆయన అనుచరులు, అధికారులను అడ్డుపెట్టుకుని మైనింగ్ మాఫియా, ముస్లింల మనోభావాలను మంట కలు పుతుంటే జగన్‌ను నవ్వించేందుకు బుగ్గన అసెంబ్లీ జోకులు వేస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్‌బోర్డు ఆ స్తులను కాపాడుతాను అని హామీ ఇచ్చిన జగన్ ఈ ఆస్తులు వక్ఫ్‌బోర్డుకు చెందినవి అని నివేదికను ఇచ్చే అధికారులను నిర్ధాక్షిణ్యంగా సస్పెండ్ చేస్తున్నార న్నారు. మైనార్టీ మినిస్టర్ అంజాద్ భాషనీ కడపకు ప్రాతినిధ్యం వహిస్తున్న మీ నియోజకవర్గంలో రఫి బ్‌షావలి దర్గాకు సంబంధించిన ఐదు ఎకరాల 70 సెంట్లు భూమి సజ్జల.రామకృష్ణారెడ్డి బామ్మర్ది కబ్జా చేస్తే జగన్ నువ్వు ఏమి చేస్తున్నావని ప్రశ్నించాడు. నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూల్, అనంతపురం,

నంద్యాల, విజయవాడ, వైజాక్ లాంటి పట్టణాల్లో నడిబొడ్డున ఉన్న వక్ఫ్‌బోర్డులను అన్యాక్రాంతం చే స్తుంటే ఏమి చేయలేని ముస్లింలు ఉన్నారని, ఒకవేళ ఏవరైనా ప్రశ్నిస్తే వారిపై దౌర్జన్యాలు, హత్యలు చేసేందుకు మీరు, నాయకులు వెనుకాడబోడం లేద ని విమర్శించారు. వైసీ పీలో ఉన్న ముస్లింలారా ఒ క్కసారి జగన్ ఆయన ఎమ్మెల్యేలు, మంత్రులు చేస్తు న్న దోపి డీలను గుర్తుంచుకుని ఆపార్టీని వీడి ప్రభు త్వంపై పోరాటానికి సిద్ధం కావాలన్నారు. టీడీపీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉన్న ముస్లింలందరూ ఏక మై మన వక్ఫ్‌బోర్డు స్థలాలను, మన హక్కులను కా పాడుకోవాలంటే అందరం టీడీపీకి మద్ధతును ఇచ్చి టీడీపీని గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

సర్పంచ్, ఉప సర్పంచ్‌ల ఔధార్యం

వింజమూరు,జనవరి21ప్రభాతవార్త: వింజమూరులో పంపు మెకానిక్‌గా పనిచేస్తూ ఇటీవల మృతిచెందిన ఆదినారాయణ కుటుంబ సభ్యులను శనివారం సర్పంచ్ నల్లగొండ్ల సృజన, ఉపసర్పంచ్ మిడదాల జయ లక్ష్మిలు కలిసి తమ సొంత 10వేల రూపా యల ఆర్థికసాయాన్ని అందించి ఔధార్యాన్ని చాటు కున్నారు . ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తరుపున రావాల్సిన పరిహారం అందేలా కృషి చేస్తామన్నారు. ఎన్నో ఏళ్ళుగా పంచాయతీలో విధులు నిర్వహిస్తూ ప్రజలకు సుపరిచితుడుగా ఉన్న ఆదినారాయణ అకాల మరణం పొందడం బాధాకరమన్నారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఆదినారాయణ కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుకున్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శీనయ్య, ఎం.రాజారెడ్డి, రాయుడు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

వింజమూరు మండల జెసిఎస్ కన్వీనర్‌గా మండాది

వింజమూరు,జనవరి21ప్రభాతవార్త: వింజమూరు మండల జెసిఎస్ కన్వీ నర్‌గా మండాది బ్రహ్మారెడ్డిని జిల్లా వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ బాలిరెడ్డి, జిల్లా అ ధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి , వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిక చేశారు. ఈసం దర్భంగా బ్ర హ్మారెడ్డి మాట్లాడుతూ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయ కులు, ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి సూచనల మేరకు గ్రామస్థాయి సచి వాలయ కన్వీనర్లు , గృహసారధులను సమన్వయం చేసు కుంటూ పార్టీ పటిష్టతకొరకు ప్రభుత్వం ప్రవే శపెట్టిన సంక్షేమ పథకాలతో , పేదలకు అందిస్తున్న సంక్షేమ పాలన గురించి మండల వైసిపి నాయకు లతో కలసి గ్రామ గ్రామాన తెలి యజేస్తానన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి బలోపేతానికి తన శక్తిమేర కృషి చేస్తూ, వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ని తిరిగి ముఖ్యమంత్రిగా, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని తిరిగి ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు పనిచే స్తానన్నారు. తనపై నమ్మకంతో స్థానిక వైఎస్ఆర్‌సిపి కన్వీనర్ రేవనూరి శ్రీనివాసులురెడ్డి, సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, వైసిపి నాయకులు పార్టీ పదవికి తన పేరును సూచించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, పల్లా మధు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పాలంబడి ద్వారా రైతుల్లో మరింత అవగాహన పెంచాలి

కోవూరు, జనవరి 21 ప్రభాతవార్త : వ్యవసాయ శాఖకు సంబంధించి పొలంబడి ద్వారా రైతుల్లో మరింత అవగాహన పెంచేలా గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సహాయ వ్యవసాయ సంచాల కులు సుజాత అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న రైతుభరోసా కేంద్రంలో శనివారం కోవూరు మండల గ్రామ వ్యవసాయ సహాయకులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ వ్యవసాయ రంగంలో వస్తున్న విప్లవాత్మకమైన మార్పులపై రైతుల్లో మరింత అవగాహన పెంచా లన్నారు. అదేవిధంగా రైతులను గ్రూపులుగా ఏర్పాటు చేసి ప్రభుత్వం సబ్సిడీతో అందజేసే వ్యవసాయ పని ముట్లను వారికి అందించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఈ క్రాప్, ఈకేవైసీపై రైతులకు వివరించి అవి చేసుకుంటే ఏమేమి ప్రయోజనాలు వస్తాయో వారికి అర్థమయ్యే రీతిలో వివరించాలన్నారు.

అభివృద్ధి,సంక్షేమం జగన్‌మోహన్‌రెడ్డికి రెండు కళ్ళు

బుచ్చి జనవరి 21 ప్రభాతవార్త ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అభివృద్ధి,సంక్షేమం రెండుకళ్ళు అని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రశంసించారు.పురందర పురంలో సిమెంటురోడ్లు ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతు ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు మన రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకొని సచివాలయ వ్యవస్థ.వాలింటరీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆయన తెలిపారు.భారతదేశంలో జగన్‌మోహన్‌రెడ్డి లాంటి ఆదర్శ ముఖ్యమంత్రి ఎక్కడ లేరని అన్నారు.గడగడపకు కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించే దిశగా ముందుకు వెళుతున్నామని అన్నారు.రామచంద్రాపురం ఇందిరమ్మ కాలనీ దారుణంగా ఉన్నింది.వారికి కూడా 7 లక్షలతో మంచి నీటి పథకం ఏర్పాటు చేసి ఇంటింటికి కుళాయి వేయడం జరిగిందని అన్నారు. అలాగే మండలప్రజాపరిషత్ నిధులతో ఇందిరమ్మ కాలనీలో సిమెంట్ రోడ్డు వేయించినట్లు ఆయన తెలిపారు. పురంధర పురంలో ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి మంజూరు చేసిన 10 లక్షల ఎంపి నిధులతో సిమెంట్ రోడ్డు వేయించడం జరిగిందని తెలిపారు.రాష్ట్రంలో ప్రజలందరు జగన్‌మోహన్‌రెడ్డి పాలన పట్ల ఎంతో సంతోషంగా ఉన్నారని ఆయన తెలిపారు.గడగడపకు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని చెప్పారు. అలాగే ఇసుకపాళెం గ్రామంలో గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈకార్యక్రమంలో నల్లపరెడ్డి రాజేంద్రకుమార్‌రెడ్డి ,చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి, ఎంపిడిఒ నరసింహారావు, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి,బుచ్చి రూరల్ బ్యాంకు చైర్మన్ మేనకూరు సీతారామిరెడ్డి బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ సచివాలయ కన్వీనర్ మోర్ల మురళీ, సీనియర్ నాయకులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి,కౌన్సిలర్లు షేక్ షకిలాబేగం,కౌన్సిలర్ చలంచర్ల శ్రీదేవి,వైసిపి నాయకులు చలంచర్ల పెంచలయ్య, కె రామచంద్రారెడ్డి, ఇరగాళ్ల కోటయ్య, కైలాసం రమణారెడ్డి, హనుమారెడ్డి ,పురందర పురం నాయకులు సుబ్బరా మిరెడ్డి,లక్ష్మీ, పలువురు వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

రెండో సారి బిసి కార్పోరేషన్ డైరక్టర్‌గా అల్లూరురాజు

సీతారామపురం జనవరి 21 ప్రభాతవార్త బిసి కులాల అభ్యున్నతిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 56 బిసి కార్పోరేషన్లను ఏర్పాటు చేసిచైర్మెన్లను ,డైరక్టర్లను నియమించిన విషయం తెలిసిందే. అయితే గత నెలలో చైర్మన్లు డైరక్టర్ల రెండు సంవత్సరాల కాల పరిమితి ముగిసింది..వారిలో జిల్లా నుండి బిసి కార్పోరేషన్ డైరక్టర్‌గా సీతారామపురం బిట్-1 ఎంపిటిసి పి.సి అల్లూరు రాజు రెండు సంవత్సరాలు పాటు బాధ్యతలు నిర్వహించారు.తదుపరి మరో రెండు సంవత్సరాల పాటు అల్లూరు రాజును రాష్ట్ర బిసి కార్పోరేషన్ డైరక్టర్‌గా కొనసాగిస్తు శుక్రవారం ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు విడుదల చేసింది. తనకు మరోసారి రాష్ట్ర బిసి కార్పోరేషన్ డైరక్టర్‌గా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు,రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి,ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డిలకు ప్రతే క ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతు బిసిలకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తు బిసిలను ఆర్థికంగా అధికార పరంగా ఉన్నతస్థాయిలో ఉంచాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని ఆయన సూచనలు పాటిస్తు బిసి వర్గాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు.బిసిలకు చెందిన ప్రతి సమస్యను జిల్లా ,రాష్ట్ర పెద్ద లకు తెలుపుతు వాటి పరిష్కారం వైపు వెళాతనని అన్నారు.

ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్‌ను కలిసిన ఆర్డీవో, డిఎస్పీ

కావలి, జనవరి 21 ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ శనివారం కావలి పట్టణంలోని పోలీస్ అతిధి గృహానికి విచ్చేశారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రమాదేవి,కావలి ఆర్డీవో శీనానాయక్, డిఎస్పీ వెంకట రమణ, తహశీల్దార్ మాధవరెడ్డి, ఎస్సీ కుల సంఘాల నేతలు కలిశారు. దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

ఎమ్మెల్యే సమక్షంలో వంద మంది యువకులు వైసిపిలో చేరిక

కావలి, జనవరి 21 ప్రభాతవార్త కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నివాసంలో ఎమ్మెల్యే సమక్షంలో కావలి పట్టణ గాయత్రినగర్‌కు చెందిన కార్తీక్ నాయకత్వంలో వంద మంది యువకులు టిడిపి నుండి వైసిపిలో చేరారు. వారందరికి ఎమ్మెల్యే వైసిపి కండువలు కప్పి పేరుపేరున పలకరించి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు పాల్గొన్నారు.

రహదారి భద్రత మనందరి బాధ్యత...అప్రమత్తంగా వాహనాలు నడపాలి

కావలి,జనవరి 21 ప్రభాతవార్త వాహనచోదకులు వాహనాల్ని అప్రమత్తంగా వుంటూ నడపాలని, రహదారి భద్రత మనందరి బాధ్యతగా భావించాలని కావలి డిఎస్పీ వెంకట రమణ తెలిపారు. 34వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్ని పురస్కరించుకొని శనివారం కావలి లారీ అసోసియేషన్ భవనంలో రవాణా శాఖ అధికారి సుందర్‌రావు అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో డిఎస్పీ వెంకట రమణ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. వాహనాలు అప్రమత్తంగా నడపకపోతే ప్రాణాలకే ప్రమాదమన్నారు. అందుచేత రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ సదస్సులో కావలి మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ సుందర్‌రావు, అసిస్టెంట్ ఇన్స్‌పెక్టర్ కరుణాకరన్, ఆర్టీసి డియం శ్రీనివాసులు, డాక్టర్లు ఆనంద్, రమ్య, రేవంత్, శశిధర్, లారీ అసోసియేషన్ అధ్యక్షులు మండలి కృష్ణారావు, రెడ్‌క్రాస్ చైర్మన్ డాకారపు రవిప్రకాష్, లారీ అసోసియేషన్ బాధ్యులు ఇ.శ్రీధర్, రంగారెడ్డి, మాల్యాద్రి, తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లకు ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించారు.

వైద్య వీరరాఘవస్వామిని దర్శించుకున్న పెళ్ళకూరు

నెల్లూరు జనవరి 21, ప్రభాతవార్త-వైద్యం త్రై అమావాస్యను పురస్కరించుకుని రూరల్ పరిధి రామ్‌నగర్‌లో ఉన్న శ్రీవైద్య వీరరాఘవస్వామి, వేమాలశెట్టి బావిని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెళ్ళకూరు.శ్రీనివాసులురెడ్డి శనివారం దర్శించుకున్నారు. అనంతరం స్వామి వారిని, వేమాలశెట్టి బావిని దర్శించుకుని స్వామి వారి ఆశీర్వాదం పొంది, తీర్థ ప్రసాదాలను అందుకున్నారు. ఈ సందర్భంగా పెళ్ళకూరు మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ:సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే సైకో పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి కలిగించమని ఆ దేవుడ్ని మనస్ఫూర్తిగా కోరుకున్నానన్నారు.

మైనింగ్ ఏర్పాటుపై ప్రజాభిప్రాయసేకరణ

సీతారామపురం జనవరి 21 ప్రభాతవార్త సీతారామపురం మండలంలోని సింగారెడ్డిపల్లి గ్రామ సమీపంలో ఎన్‌జిఎన్ మినరల్ ప్రవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మైనింగ్ ఏర్పాటు చేస్తున్న సందర్భంగా గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని జిల్లా రెవిన్యూ అధికారిణి నారాయణ పర్యటించి ప్రజాబిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మైనింగ్‌కి సంబందించిన నిబందనలు పరిస్థితులపై మైనింగ్ యాజమాన్యం తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలు తమ అభిప్రాయాన్ని తెలియజేస్తు 129/ పి సర్వే నెంబర్‌లో ఓపన్ కాస్టు పద్ధతిలో 12.857 హెక్టార్ల విస్తీర్ణంలో క్వాట్ 12.168 టిపిఎ మైనింగ్ ప్రాజక్టు ను ఏర్పాటు చేసినందున సింగారెడ్డిపల్లి గ్రామంలో ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని పశువులకు మేత దొరకడం కష్టంగ మారుతుందని ప్రజలు అధికారులకు తెలియజేశారు. పర్యావరణ అనుమతులు,ప్రజాభిప్రాయ సేకరణను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి అందరికి న్యాయం జరిగేలా చూస్తామని డిఆర్ఒ నారాయణమ్మ తెలిపారు. అనంతరం కొందరు పర్యావరణ ప్రేమికులు ప్రజలకు అధికారులకు పర్యావరణ పరిరక్షణ సందేశాలను తెలిపారు.ఈకార్యక్రమంలో పర్యావరణ శాఖ ఇఇ,తహసిల్దారు షాజియాబేగం, ఇఒపిఆర్‌డి భార్గవి,ఆర్ఐ శ్రీనివాసులు,విఆర్ఒ శ్యామ్,ఎన్‌డిఒలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

ఇందిరమ్మకు అభినందనల వెల్లువ

జలదంకి,జనవరి21,ప్రభాతవార్త: జలదంకి వై.సి.పి మహిళానాయకురాలు తిప్పారెడ్డి ఇందిరమ్మకు అభిమానులు తమ ఆత్మీయ అభినందనలతో ముంచెత్తుతున్నారు.స్థానికంగా పార్టీపటిస్టతతో పాటు పంచాయతీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిమరల్చి ఇందిరమ్మ తనదైన శైలిలో ముందుకుపోతుంది.ప్రస్తుత రాజకీయాలలో విమర్శకులకు తావివ్వకుండా ప్రత్యర్థులకు ఎలాంటి అవకాశం ఇవ్వని డేరింగ్ లీడర్‌గా ఆమె అందరిచేత ఔరా అనిపించుకుంటు తన మార్కు రాజకీయంతో దూసుకుపోతుండడం గమనార్హం.అటు ఉదయగిరి శాసనసభ్యుడు మేకపాటి చంద్రశేఖరరెడ్డికి నమ్మిన బంటుగ,ఇటు మండల కన్వీనర్ చేవూరు జనార్ధనరెడ్డి అడుగు జాడల్లో నడుస్తూ వివాదరహితంగా మంచిపేరుతెచ్చుకుంటున్న క్రమంలో పార్టీపెద్దలు ఆమెకు జగనన్న సచివాలయాల మండల కీన్వనర్‌గా నియమించడంతో ఆమె వర్గీయులలో అమితోత్సాహం పెల్లుబికింది.శనివారం ఉదయంనుంచే ఆమె నివాసానికి పలువురు ఆత్మీయులు అభిమానులు పార్టీకార్యకర్తలు చేరుకొని అభినందించడం కనిపించింది.భవిష్‌లో మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.అంతేకాకుండా శుభాభినందనలు తెలుపుతూ ప్లెక్సీలు కూడా ఏర్పాటుచేశారు.పార్టీకి బద్దులై పటిస్టతకు శ్రమించేవారిక తప్పక గుర్తింపు వుంటుందనడంలో ఎలాంటి సందేహం ఉండదని ఈనియామకం సూచనగా నిలుస్తుందని పలువురు అంటుండడం ఇక్కడ గమనార్హం. మొత్తంమీద జలదంకితో ఇందిరమ్మ వర్గీయులు కుషీ,కుషీగా గంతులేయడం కనిపిస్తుంది.

తిప్పలో స్వయం ఉపాదిపదకాలతో జీవనప్రమాణాలు మెరుగుపరుస్తా

బిట్రగుంట,జనవరి 21,ప్రభాతవార్త: బోగోలు మండలం కప్పరాళ్ళతిప్పలో నేర ప్రవృత్తికి,సారాతయారి విక్రయాలకు దూరంగ వున్నవారికి స్వయం ఉపాదిపదకాలద్వార వారి జీవనప్రమాణాలను మెరుగుపరుస్తానని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పారు.మండల వై.ఎస్.ఆర్ క్రాంతిపదం కార్యాలయంలో శనివారం సాయంత్రం డి.ఆర్.డి.ఎ,వై.ఎస్.ఆర్ క్రాంతిపదం సహకారంతో సారావృత్తి మానేసిన మహిళలకు స్వయం ఉపాదిపదకంకింద ఏర్పాటుచేసిన కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఆయన ప్రారం భించారు.ఈసందర్భంగా మాట్లాడుతు గతంలో కప్పరాళ్ళతిప్పకి,ప్రస్తుత కప్పరాళ్ళతిప్పకి చాలా వ్యత్యాసం వుందన్నారు.తిప్పలో ఉన్నతచదువులు చదువుకొని మంచి స్థాయిలో ఉండడంకూడా ప్రసంసనీయ మన్నారు.ఇంకను ఎవరైనా నేరప్రవుత్తి కలిగిన వారుంటే ఆవూబిలోనుంచి బయటకువచ్చి స్వయం ఉపాదివైపు మొగ్గుచూపితే వారిక ప్రభుత్వం అండదండగా వుంటుందన్నారు.ఇటీవల వందమందిని సారావృత్తి మానేసిన వారికి ఒక్కొక్కరికి పునరావాసం కింద లక్షరూపాయల చొప్పున చెక్కులు పంపిణిచేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.కుట్టు శిక్షణ నేర్చుకున్నవారికి దాతల సహకారంతో కుట్టు మిషన్లు ఉచితంగా అందిస్తామన్నారు.ఈకార్యక్రమంలో ఎం.పి.పి మేకల సుజాత,జట్.పి.టి.సి మద్దిబోయిన కీర్తన,మండలపరిషత్ ఉపాధ్యక్షురాలు మద్దిబోయిన పద్మ,మండల వై.సి.పికన్వీనర్ మద్దిబోయిన రఘు,కావలి ఎ.ఎమ్.సి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్,ఎం.డి.ఒ గోవిందరావు,ఎం.పి.టి.సి ఎ.కె సుందర్‌రాజు,గ్రామ సర్పంచ్ అనిత,వెలుగు ఎ.పి.ఎం నాగమణి,వై.సి.పి నేతలు అధికారులు,తిప్ప గ్రామస్తులు పాల్గొన్నారు.

కోనలో వైభవంగా నృసింహుని నిత్య కళ్యాణం

పెంచలకోన(రాపూరు), జనవరి 21 ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం వైభవంగానిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారికి ప్రత్యేకంగా అబిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఉదయం 9.30 గంటలకు స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించివేదపండితులు, వేదమంత్రాలు, మంగళవాయిద్యాల మధ్య స్వామి వారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారిని ప్రత్యేకంగా ఆలంకరించి తిరుచ్చిపై వుంచి బోయిలు మొసుకుంటూ వచ్చి స్వామి వారి సహస్ర దీపాలంకరణమండపంలో వుంచి వేదపండితులు స్వామి వారికి ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారినిదర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన,వసతి ఏర్పాట్లను ఆలయ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, ఇతర అధికారులు వర్యవేక్షించారు.

కెఏటీ ఫలితాల్లో సత్తా చాటిన శ్రీచైతన్య విద్యార్థులు

నెల్లూరు,జనవరి32 ప్రభాతవార్త-విద్య కెఏటీ ఫలితాల్లో నగరంలోని స్థానిక వనంతోపు సెంటర్‌లోని శ్రీచైతన్య పాఠశాల ప్రధాశాఖ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచి సత్తా చాటారు. 6నుండి 10వ తరగతి విద్యార్థులకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, విభాగాల్లో నిర్వహించిన ఈ పరీక్షల్లో ఓకే శాఖనుండి సుమారు 50మంది విద్యార్థులు పాల్గొనగా 5గురువిద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచి రూ.1000 నగదు బహుమతులు అందుకున్నాఉ. అలాగే మరో 30మంది విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా స్థానిక పాఠశాలలో విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వి.కల్పన,సిబ్బంది ఆంజనేయులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

కలువాయమ్మ సన్నిధిలో అమావాస్య పూజలు

కలువాయి జనవరి21 ప్రభాతవార్త కలువాయి గ్రామదేవత శ్రీకలువాయమ్మ అమ్మవారి సన్నిధిలో శనివారం అమావాస్య సందర్భంగా విశేష పూజలు,హోమాలు నిర్వహించారు. ప్రతి అమావస్యనాడు నిర్వహించే దేవి హోమాలలో భాగంగా వేకోజామున అమ్మవారి సన్నిధిలో గణపతి,మహాకాళి, నవగ్రహా ,శనిదేవుని మూల మంత్ర హోమాలు జరిగాయి.అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈకార క్రమానికి నిర్వాహకులుగా బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన మురారిశెట్టి సురేష్ ,రాధా దంపతులు సుమంత్ కుటుంబసభ్యులు ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా వ్యవహరించారు.మధ్యహ్నం ఆలయం నందు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని కలువాయికి చెందిన కామాబత్తుల పెంచలయ్య,రాజేశ్వరీ కుటుంబసభ్యులు నిర్వహించారు.ప్రతి మాసం గ్రామ సుభిక్షిం కొరకు భక్తుల సహకారంతో దేవి హోమాలను అమావస్యనాడు ఆలయం నందు విశేషంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమీటి సభ్యులు పూజార్లు తెలిపారు.

టిప్పర్ కిందపడి వృద్ధుడు మృతి

చేజర్ల,జనవరి21ప్రభాతవార్త: చేజర్ల మండలం ఆదూరుపల్లి లో టిప్పర్‌కింద పడి ఓ వృద్ధుడు మృతిచెందిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కలువాయి మండలం గోవవరంకు చెందిన కాకుమూరు పెంచలయ్య (70) గత 8సంవత్సరాలుగా ఆదూరుపల్లి బస్టాండు వద్ద చెప్పులు కుట్టుకుంటూ , తాళ్ళు పేనుతూ జీవించేవాడు . ఈక్రమంలో శుక్రవారం రాత్రి బాగామద్యం సేవించి బస్టాండులోని డివైడర్‌మీదనుంచి రోడ్డుమీద పడ్డాడు . ఆ సమయంలో అటువైపు వెళుతున్న టిప్పర్ పెంచలయ్యను గుర్తించకుండా తొక్కించుకొని వెళ్ళిపోయింది. గుర్తుతెలియని వాహనం ఢీకొని పెంచలయ్య మృతిచెందాడని పోలీసులకు సమాచారం రావడంతో వారు పెంచలయ్య కుటుంబ సభ్యులకు సమాచారం అందించి మృతదేహాన్ని పోస్టుమార్టంకై నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సంగం సిఐ రవినాయక్ , చేజర్ల ఎస్ఐ మరిడి నాయుడు లు సంఘటనా స్థలంలో విచారించి సిసి కెమెరా ఫోటోల ఆధారంగా వాహనాన్ని గుర్తించారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు .

23న కృష్ణచైతన్యలో ప్రాంగణ మెగా జాబ్‌మేళా

నెల్లూరు,జనవరి21 ప్రభాతవార్త-విద్య కాకుటూరులోని కృష్ణచైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఈనెల 23న మేజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ ఆధ ర్యంలో మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నామని కృష్ణచైతన్య విదా ర్యసంస్థల డైరెక్టర్ ఆర్వి.కృష్ణారెడ్డి, పి.చంద్రశేఖర్‌రెడ్డిలు పేర్కొన్నారు. శని వారం స్థానిక కళాశాలలో మెగా జాబ్ మేళా కు సంభంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతు ఈ మెగాజాబ్ మేళాలో 16కుపైగా ఐటీ, ఇండ్రస్ట్రీ అనుభంద కంపెనీలు ఉద్యోగుల కోసం పాల్గొన్ననున్నాయన్నారు. ఈ ఎంపికల ద్వారా సుమారు 1000మంది నిరుద్యోగులకు కల్పించటం జరుగుతుందన్నారు. గత 4 సంవత్సరాల్లో 10, ఇంటర్, డిగ్రీ,ఇంజనీరింగ్ చదివిన నిరుద్యోగులు ఈ ఎంపికల్లో పాల్గొన్నవచ్చున్నారు. తమ విద్యాసంస్థల్లో విద్యార్థులకే కాకుండా జిల్లాలోని నిరుద్యోగులకు ఉద్యోగఅవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ మేళాను ఏర్పాటుచేయనున్నామన్నారు. జిల్లాలోని అందరూ నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనంతరం జాబ్‌మేళా వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యు.మల్లికార్జునయ్య, టి.జ్యోతి, ప్లేస్‌మెంట్ అధికారి డి.భానుచంద్రరెడ్డి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైద్య వీరరాఘవేంద్ర స్వామికి జనసేన నాయకుల ప్రత్యేక పూజలు

నెల్లూరు,జనవరి21 ప్రభాతవార్త-విద్య నగరంలోని స్థానిక దర్గామిట్ట లోని వేమాలశెట్టి భావి వద్ద శనివారం త్రై అమావాస్య సంరద్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజాకార్యక్రమాల్లో జనసేన జిల్లా ప్రదాన కార్యదర్శి గునుకుల కిషోర్ ముఖ్యఅతిధిగా పాల్గొని శ్రీ వైద్య వీరరాఘ వేంద్రస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది జరిగే ఈ పూ జల్లో ఆయన పాల్గొని జిల్లా వాసులు సుఖసంతోషాలతో ఉం డాలని కోరారు. అలాగే రాష్ట్రంలో అసమర్థ పాలన సాగిస్తున్న వైకాపా పాలన పోవాలని ప్రజల కోసం విలాసవంతమైన జీవితాన్ని త్యాగం చేసి ప్రజా సంక్షేమం కోసం నిస్వార్థంగా రాజకీయాల్లోకి వచ్చిన తమ అధినేత పవన్ కళ్యాణ్ ముఖమంత్రి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ప్రశాంత్ గౌడ్, సికిందర్, కంధర్, ప్రభు, దేవా తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణీకులకు ఇబ్బందికరమైన వ్యర్థాలను తరలిస్తే కఠిన చర్య

మర్రిపాడు,జనవరి21ప్రభాతవార్త: మర్రిపాడులోని నెల్లూరు-ముంబయి జాతీయ రహదారిపై కడపజిల్లా బద్వేల్ వైపు నుండి నెల్లూరు వైపు చికెన్ వేస్ట్ వ్యర్థాలను తరలిస్తున్న మూడు మినీ ట్రక్కులను శనివారం స్థానిక ఎస్ఐ విశ్వ నాధరెడ్డి పట్టుకొని సీజ్ చేశారు. చికెన్ వ్యర్థాల ను మినీ ట్రక్కులో తరలిస్తు న్నసంగం, బుచ్చి, నె ల్లూరు తదితర ప్రాంతాల్లో చేపలకు ఆహారంగా వాడుతున్నారు. ఈవాహ నాలు జాతీయ రహదారిపై వెళుతుండగా దుర్వా స న వెదజల్లడంతో సమీప గ్రామస్తులు ఇబ్బందులువడుతున్నారు. దీంతో వ్యర్థాలు తరలిస్తున్నారని సమాచారం రావడం తో ఎస్ఐ విశ్వనాధ రెడ్డి తన సిబ్బం దితో కలసి ట్రక్కులను పట్టుకు న్నా రు. వాహ నాలను సీజ్‌చేసిస్థానిక పోలీ స్టేషన్‌కు తర లించారు. జాతీ య రహదారిపై వ్య ర్థాల ను తరలిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ విశ్వనాధరెడ్డి హెచ్చరించారు.